**<u>యునైటెడ్ కింగ్డమ్ విదేశాంగ కార్యదర్శి మరియు ఎక్స్చెకర్ చాన్సలర్ భారత్ సంయుక్త పర్యటన</u>**

**<u>(జులై 7-8, 2014)</u>**

జులై 5, 2014

యునైటెడ్ కింగ్డమ్ కామన్వెల్త్ మరియు విదేశాంగ కార్యదర్శి , శ్రీ విలియం హేగ్ మరియు UK ఎక్స్చెకర్ చాన్సలర్, శ్రీ జార్జ్ ఒస్బోర్న్ 7-8 జులై, 2014 ల మధ్య భారత్ లో సంయుక్తముగా అధికార పర్యటన చేయనున్నారు.

UK విదేశాంగ కార్యదర్శి భారత విదేశాంగ మంత్రి , శ్రీమతి సుష్మా స్వరాజ్ తో 8 జులై 2014 న హైదరాబాద్ హౌస్ లో డేలిగేషన్ స్థాయి చర్చలు జరపనున్నారు . ఇరు పక్షాలు పరస్పర ఆసక్తి కలిగిన ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ విషయాలు చర్చిస్తారు.

ఎక్స్చెకర్ చాన్సలర్ భారత ఆర్ధిక మరియు రక్షా మంత్రి శ్రీ అరుణ్ జైట్లీ తో ఎకనామిక్ మరియు ఫైనాన్షియల్ డైలాగ్ (EFD) లో పాల్గొంటారు. ఇద్దరు మంత్రులు గౌ. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడి ని 8 జులై 2014 న సంయుక్తముగా కలుస్తారు. వారు ముంబై కూడా సందర్శిస్తారు.

ఈ ఇద్దరు మంత్రులతో పాటు UK నుంచి ముగ్గురు ఇతర మంత్రులు – శ్రీ గ్రెగోరి బర్కర్ MP, భారత్ తో వ్యాపార సంబంధాలు మరియు వాతావరణ మార్పులు ఇంకా శక్తి వ్యవహారాలు చూసే మంత్రి, శ్రీ ఒలివర్ లేట్విన్ MP, కాబినెట్ ఆఫీస్ లో ప్రభుత్వ విధానాలు చూసే మంత్రి, మరియు శ్రీ జోసెఫ్ ఎడ్మండ్ MP, కాబినెట్ ఆఫీస్ లో మంత్రి కూడిన ఓ అధికారిక బృందం వస్తున్నది.

2004 నుండి భారత్ మరియు యునైటెడ్ కింగ్డమ్ ల మధ్య క్రమబద్ధమైన ఉన్నత స్థాయి రాకపోకలతో మరియు అనేక రంగములో పెరుగుతున్న సహకారముతో కూడిన వ్యూహాత్మక భాగస్వామ్యమున్నది. ప్రస్తుత సంయుక్త పర్యటన భారత్ -యూకే వ్యూహాత్మక భాగస్వామ్యమును మరింత బలపరచేందుకు ఇరు పక్షాలకు అవకాశం ఇవ్వనున్నది.

న్యూ ఢిల్లీ

జులై 5, 2014